# 'హైదరాబాద్ స్టేట్ బ్యాంక్' లావాదేవీలు ఎలా జరిగేవి?



గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

అక్టోబర్ 30 తరువాయి

**103. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తెలంగాణ ఏర్పాటు చేయాలని పార్లమెంట్‌లో నినదించిన తొలి ఆంధ్రఎంపీ ఎన్‌జీ రంగా
2. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నికల్లో తొలిసారి గెలిచిన ఉద్యమనేత ఎస్ వెంకట్రాం రెడ్డి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి
**వివరణ –**
- తెలంగాణ ఏర్పాటు చేయాలని పార్లమెంట్‌లో నినదించిన తొలి ఆంధ్రా ఎంపీ ఎన్ జీ రంగా తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నికల్లో తొలిసారి గెలిచిన ఉద్యమ నేత ఎస్ వెంకట్‌రాం రెడ్డి (ఎమ్మెల్యే)

**104. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలిదశ ఉద్యమంలో తొలిసారి హైదరాబాద్ నగరంలో కాల్పులు జరిగింది.. అంజలి టాకీస్ వద్ద
2. తొలిదశ ఉద్యమంలో మొదటి సదస్సు.. రెడ్డి హాస్టల్ సదస్సు (1969, మార్చి 8,9)

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి
**వివరణ –**
- తొలిదశ ఉద్యమంలో తొలిసారి హైదరాబాద్ నగరంలో కాల్పులు జరిగింది.. అంజలి టాకీస్ వద్ద
- తొలిదశ ఉద్యమంలో మొదటి సదస్సు.. రెడ్డి హాస్టల్ సదస్సు (1969, మార్చి 8,9)

**105. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, మే 21న తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడిగా మర్రి చెన్నారెడ్డి ఎన్నిక
2. 1969, జూన్ 1న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీగ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి
**వివరణ –**
- 1969, మే 21న తెలంగాణ ప్రజా సమితి అధ్యక్షుడిగా మర్రి చెన్నారెడ్డి ఎన్నికయ్యారు
- 1969, జూన్ 1న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌ను ఏర్పాటు చేశారు.
- దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు

**106. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జనవరి 19న ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు
2. 1969, ఫిబ్రవరి 25న మదన్ మోహన్ కన్వీనర్‌గా తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ ఏర్పడింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి
**వివరణ –**
- 1969, జనవరి 19న ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.
- 1969, ఫిబ్రవరి 25న మదన్ మోహన్ కన్వీనర్‌గా తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ ఏర్పడింది

**107. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. సైనిక శాఖను 1864లో స్థాపించారు
2. సైనిక శాఖ పర్యవేక్షణకు దాఫ్తర్ – ఎ – నజమ్ అనే అధికారి ఉండేవారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** సి
**వివరణ –** సైనిక శాఖను 1864లో స్థాపించారు
సైనిక శాఖ పర్యవేక్షణకు 'దాఫ్తర్ – ఎ – నజమ్' జమీయత్ అనే అధికారి ఉండేవారు

**108. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. హైదరాబాద్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ – గోవిందరాజ్ పిళ్లై, సురేంద్రనాథ్ నాగర్
2. విమోచనోద్యమ సమితి తెలంగాణ : కాళోజీ నారాయణరావు
3. తెలంగాణ కార్మిక పార్టీ : జనార్ధన్ రెడ్డి
4. తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త మండలి: ఎ రాంబ్రహ్మం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 1, 3 సరైనది
సి) 2, 3 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** డి
**వివరణ –**
- హైదరాబాద్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ – గోవిందరాజ్ పిళ్లై, సురేంద్రనాథ్ నాగర్
- విమోచనోద్యమ సమితి తెలంగాణ : కాళోజీ నారాయణరావు
- తెలంగాణ కార్మిక పార్టీ : జనార్ధన్ రెడ్డి
- తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త మండలి: ఎ రాంబ్రహ్మం

**109. 1969లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఖమ్మంలో ప్రారంభమైన దీక్షకు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.**
1. అన్నాబత్తుల రవీంద్రనాథ్ 1969, జనవరి 9న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టాడు
2. ఖమ్మం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కవిరాజ మూర్తి కూడా నిరాహారదీక్షలో పాల్గొన్నారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** బి
**వివరణ :**
- ఖమ్మం నగరంలో 1969, జనవరి 8న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఊరేగింపు జరిగింది.
- ఈ ఊరేగింపులో జీపు ముందుభాగంలో అన్నాబత్తుల రవీంద్రనాథ్, ఖమ్మం మున్సిపల్ వైస్ చైర్మన్ కవిరాజమూర్తి నిల్చొని ప్రజలకు అభివాదం చేశారు.
- ఉరేగింపు గాంధీచౌక్‌కు చేరుకున్నాక నాటి వర్ధన్నపేట శాసనసభ్యుడు టీ పురుషోత్తమరావు జీపు పై ఉన్న వీరిద్దరికి పూలమాలలు వేసి తిలకం దిద్దారు.
- ఈ ఊరేగింపులో నాన్ ముల్కీలు వెళ్లిపొండి, తెలంగాణ రక్షణలు అమలు జరపాలని అనే నినాదాలు మార్మోగాయి.
- 1969, జనవరి 8న తెలంగాణ రక్షణలు అమలు కోసం ఖమ్మం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.
- అన్నాబత్తుల రవీంద్రనాథ్ తొలిరోజు ఆమరణ నిరాహార దీక్షలో కూర్చున్న వ్యక్తి ఖమ్మం మున్సిపల్ వైస్ చైర్మన్ కవిరాజ మూర్తి .

**110. కింది వాక్యం ఎవరి గురించి వివరించినదో గమనించి సరైన జవాబును గుర్తించండి.**
1969లో తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు. 'తెలంగాణ సాధన సమితి'లో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్ సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు. తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. ఈయన 2012, సెప్టెంబర్ 21న నివాసం అయిన హైదరాబాద్‌లో కన్నుమూశారు.
ఎ) కొండా వెంకటరెడ్డి
బి) టీ అంజయ్య
సి) వందేమాతరం రామచంద్రరావు
డి) కొండా లక్ష్మణ్ బాపూజీ

**జవాబు :** డి
**వివరణ :**
- కొండా లక్ష్మణ్ బాపూజీ (1915–2012) కొండా లక్ష్మణ్ బాపూజీ 1915, సెప్టెంబర్ 27న ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించారు. ఈయన నివాసాన్ని జలదృశ్యం అని అంటారు.
- ఈయన స్వాతంత్ర్య సమరయోధుడు. 1931లో మహాత్మాగాంధీని కలిశారు. గాంధీజీ ప్రభావంతో 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.
- నిజాంకు, 1969లో తెలంగాణ కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన మొదటి వ్యక్తిగా చరిత్రలో పేరు సంపాదించారు.
- తెలంగాణ సాధన సమితిలో సభ్యునిగా కొనసాగారు. మండల్ కమిషన్‌ని సిఫారసులను రాజీవ్ గాంధీ వ్యతిరేకించినందుకు బాపూజీ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వాన్ని వదులుకున్నారు.
- బాపూజీ తుదిశ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు.
- 2012, సెప్టెంబర్ 21న నివాసం అయిన జలదృశ్యం (హైదరాబాద్)లో కన్నుమూశారు.

**111. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్‌కు మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4న తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు :** డి
**వివరణ –**
- తెలంగాణలో తొలి బంద్ సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 3న తెలంగాణ బందు మల్లికార్జున్ పిలుపునిచ్చారు.
- తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే. మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. తెలంగాణ బంద్ విజయవంతమైంది. నాటి తెలంగాణ శాసనసభలో కదలిక వచ్చింది.
- మార్చి 15 లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయక పోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
- మార్చి 7న సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకు ముందు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తవేయాలని రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణ 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది. తిరిగి పరిస్థితి ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లు తయారైంది.

**112. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1943లో నిజాం ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ బ్యాంక్‌ను ప్రారంభించింది. లావాదేవీలు ఉస్మానియా సిక్కా ద్వారా జరిగేవి
2. 1918లో ఉస్మాన్ అలీఖాన్ రూ.100 నోటు జారీ చేశారు
3. సొంత కరెన్సీ కలిగిన ఏకైక సంస్థానం హైదరాబాద్ ఉండేది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 3 సరైనది బి) 1, 2 సరైనవి
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ సరైనవే

**జవాబు :** సి
**వివరణ :**
- బ్యాంకింగ్ – 1869లో బ్యాంక్ ఆఫ్ బెంగాల్ శాఖ ఏర్పాటు చేశారు
- 1927లో ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మారి హైదరాబాద్ ప్రభుత్వ బ్యాంకుగా పనిచేసింది
- 1918లో టాటా ఇండస్ట్రియల్ బ్యాంక్ ఏర్పాటు చేశారు
- 1942లో నిజాం ప్రభుత్వం హైదరాబాద్ స్టేట్ బ్యాంక్‌ను ప్రారంభించింది. లావాదేవీలు ఉస్మానియా సిక్కా ద్వారా జరిగేవి
- సొంత కరెన్సీ కలిగిన ఏకైక సంస్థానం హైదరాబాద్
- 1918లో ఉస్మాన్ అలీఖాన్ రూ.100ల నోటు జారీ చేశారు

**113. కింది వాటిలో ఏ సభను 'ఢోకా దిన్న తెలంగాణ' అంటారు?**
ఎ) తెలంగాణ ఐక్యవేదిక
బి) సూర్యాపేట సమావేశం
సి) వరంగల్ మీటింగ్
డి) భువనగిరి సభ

**జవాబు :** బి
**వివరణ :** తెలంగాణ మహాసభ 1వ సమావేశం 1997 ఆగస్టు 11న సూర్యాపేటలో జరిగింది
- సూర్యాపేట సమావేశాన్ని 'ఢోకా దిన్న తెలంగాణ' సభ అంటారు
- మారోజు వీరన్న అజ్ఞాతవాసంలో ఉన్నందున సూర్యాపేట సభకు అధ్యక్షుడు చెరుకు సుధాకర్ కార్యదర్శిగా వి.ప్రకాశ్
- సూర్యాపేట సభలో వి.ప్రకాశ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభకు హాజరైన ప్రేక్షకులు చప్పట్లతో ఆమోదం తెలిపారు
- వి. ప్రకాశ్ సంపాదకులుగా ప్రత్యేక తెలంగాణ సిద్ధాంత వ్యాప్తి కోసం తెలంగాణ మహాసభ మాసపత్రికను ప్రచురించారు
- తెలంగాణ ప్రాంతానికి వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయంపై మేధావులు రాసిన వ్యాసాలను వి.ప్రకాశ్ ఈ పత్రికలో ప్రచురించారు
- సూర్యాపేట సభలో చెరుకు సుధాకర్ ప్రత్యేక తెలంగాణ డిమాండ్‌తో పాటు 16 డిమాండ్‌లతో సూర్యాపేట ప్రకటనను ప్రతిపాదించారు

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐటీలో...
ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ-బాంబే)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 28
- పోస్టులు: టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ మెకానిక్, టెక్నికల్ సూపరింటెండెంట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: నవంబర్ 29
- వెబ్‌సైట్: https://www.iitb.ac.in

### హాల్‌లో...
హైదరాబాద్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఏవియానిక్స్ డివిజన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 17
- పోస్టులు: సీఎంఎం ఇంజినీర్, మిడిల్ స్పెషలిస్ట్, జూనియర్ స్పెషలిస్ట్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: నవంబర్ 24
- వెబ్‌సైట్: www.hal-india.co.in

### బెల్‌లో...
బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ఇంజినీర్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: సీనియర్ ఇంజినీర్
- అర్హతలు: బీఈ/బీటెక్ (ఐటీ/సైబర్ సెక్యూరిటీ లేదా ఈసీఈ)లో ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: నవంబర్ 18
- వెబ్‌సైట్: www.bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ ప్రత్యేకం : ఎకానమీ, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ముల్కీ లీగ్‌ను నిజాం ఏ సంవత్సరంలో స్థాపించారు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
చరిత్ర బిట్స్



**అక్టోబర్ 27 తరువాయి..**

**346. సరైన వ్యాఖ్య/ వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1883లో సాలార్ జంగ్–1 మరణం తర్వాత సాలార్ జంగ్–2 దివాన్ అయ్యాడు. పాలనలో ఇతను నాన్ ముల్కీల (ముల్కీయేతరల)కు అనుకూలంగా వ్యవహరించేవాడు
2. రెండో సాలార్ జంగ్ ఉర్దూను అధికార భాషగా చేయడం, ఆంగ్లంను తప్పనిసరి చేయడంతో ఈ భాషల్లో నైపుణ్యం లేని ముల్కీలకు (స్థానికులకు) ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యం తగ్గింది
3. ఆరో నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ పాలనలో 1886లో స్థానికత ఆధారంగా ప్రభుత్వంలో పని చేస్తున్న మొదటి సివిల్ ఉద్యోగుల జాబితాను తయారు చేశారు

1. 1 2. 2
3. 3 4. 1, 2, 3

**347. సరైన జవాబును గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : నాన్–ముల్కీ అధికారులకు జాగీర్లు, బిరుదులు ఇవ్వరాదని సాలార్ జంగ్–1 నిర్ణయించాడు
కారణం (ఆర్) : హైదరాబాద్ రాజ్యంలో ముల్కీయేతరులు పెరిగిపోవడం వల్ల దక్కన్ సంస్కృతి, సంప్రదాయాల్లో, రాజకీయాల్లో మార్పులు వస్తాయని గ్రహించిన సాలార్ జంగ్–1 వారి ప్రాధాన్యం తగ్గించడానికి కొన్ని చర్యలు తీసుకున్నాడు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే , (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**348. 1886 నాటి మొదటి ఉద్యోగుల సివిల్ లిస్ట్ ప్రకారం నాన్ ముల్కీ ఉద్యోగుల జీతాలపై ఖర్చు ఎంత శాతం తేలింది?**
1. 42 శాతం 2. 58 శాతం
3. 40 శాతం 4. 60 శాతం

**349. ఆరో నిజాం మహబూబ్ అలీఖాన్ ముల్కీలకు అనుకూలంగా ఏ సంవత్సరంలో గెజిట్ (జరీదా)ను జారీ చేశాడు?**
1. 1884 2. 1886
3. 1888 4. 1890

**350. ముల్కీ అనే పదం మొదటిసారి ఎక్కడ ఉపయోగించారు?**
1. 1886 ఉద్యోగలు సివిల్ లిస్ట్
2. 1888 గెజిట్
3. 1895 ఉద్యోగుల సివిల్ లిస్ట్
4. ఏదీకాదు

**351. కింది వాటిలో సరికాని (తప్పు) వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. 1888 గెజిట్ ప్రకారం 15 సంవత్సరాల పాటు నిజాం రాష్ట్రంలో స్థిరపడిన వారిని ముల్కీలుగా గుర్తిస్తారు
2. నిజాం రాజ్యంలో ఉద్యోగాలన్నీ అర్హతలను అనుసరించి విదేశీయుల జోక్యం లేకుండా దేశీయులకే ఇవ్వాలి
3. నాన్ – ముల్కీలు ఉద్యోగం పొందాలంటే దివాన్ ప్రత్యేక అనుమతి తీసుకోవాలి

1. 1 2. 2
3. 3 4. 2, 3

**352. మొదటి హైదరాబాద్ సివిల్ సర్వీసెస్ పరీక్ష ఏ సంవత్సరంలో జరిగింది?**
1. 1882 2. 1884
3. 1886 4. 1888

**353. 1884 మొదటి హైదరాబాద్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఎంపికైన ముల్కీలు, నాన్ ముల్కీల నిష్పత్తి ఎలా ఉంది?**
1. 40:60 2. 48:52
3. 52:48 4. 35:65

**354. నిజాం పాలనా కాలాలను సరిగా జత చేయండి.**
1. నాలుగో నిజాం ఎ. 12 సం.లు
2. ఐదో నిజాం బి. 28 సం.లు
3. ఆరో నిజాం సి. 37 సం.లు
4. ఏడో నిజాం డి. 342 సం.లు

1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 2–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**355. ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముల్కీ నిబంధనలను మరింత పటిష్టం చేస్తూ ఏ సంవత్సరంలో ముల్కీ ఫర్మానా జారీ చేశాడు?**
1. 1911 2. 1919
3. 1926 3. 1930

**356. సరైన జవాబును గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ) : 1886–1894 మధ్య కాలంలో నిజాం రాజ్యంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాల సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. దాంతో పాటు నాన్ ముల్కీల సంఖ్య 48 శాతం నుంచి 66 శాతం అయ్యింది
కారణం(ఆర్) : నాన్ ముల్కీలు 12 సంవత్సరాలు ఉద్యోగం (సర్వీసు) చేస్తే సదరు ఉద్యోగుల పిల్లలు ముల్కీలు అవుతారనే నిబంధన వల్ల ముల్కీల సంఖ్య పెరిగింది
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్) (ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**357. సరైన వ్యాఖ్యలను గుర్తించండి.**
1. రాజ్యంలో నాన్ ముల్కీలు ఆధిపత్యం చెలాయించడానికి రెండో సాలార్ జంగ్ మద్దతే కారణమని అంతేగాక రాజుకు కూడా గౌరవం ఇవ్వడం లేదని రాజ కుటుంబీకులు ఆగ్రహంతో ఉన్నారు
2. పై కారణాలతో పాటు ముల్కీ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నిజాం రెండో సాలార్ జంగ్‌ను 1887లో రాజీనామా చేయించాడు.
3. తర్వాత 1887లో దివాన్ (ప్రధాని)గా అస్మాన్‌జా బాధ్యతలు స్వీకరించాడు

1. 1 2. 2
3. 3 4. 1, 2, 3

**358. నిజాం కాలంలో ముల్కీల హక్కులను సమర్థించే పత్రికగా పేరు పొందింది ఏది?**
1. హైదరాబాద్ రికార్డర్
2. ఇలాహిబక్ష్
3. ది మహమ్మదీన్
4. ఏదీ కాదు

**359. సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. ఏడో నిజాం రాజ్యంలో స్థానికులు మాట్లాడే దక్కన్ ఉర్దూ కాకుండా ఉత్తర భారత ఉర్దూ అయిన లఖ్నవీ ఉర్దూను ఉపయోగించేవారు. దీంతో భాషా పరంగా కూడా ముల్కీ, నాన్ ముల్కీ అనే తేడాలు బలపడ్డాయి
2. పై పరిస్థితి కారణంగానే దక్కన్ జాతీయ వాదం, దక్కన్ ముస్లిం సార్వభౌమాధికారం వంటి సిద్ధాంతాలు పుట్టుకొచ్చాయి
3. డాక్టర్ జోరే (ఉస్మానియా వర్సిటీ ఉర్దూ ప్రొఫెసర్) దక్కన్ జాతీయవాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు

1. 1 2. 2
3. 1, 2 4. 1, 2, 3

**360. మీర్ మహబూబ్ అలీఖాన్ కాలంలో ఉన్న వివిధ రకాల ముల్కీలకు సంబంధించి సరైన వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. బోనఫైడ్ ముల్కీలు, హైదరాబాద్‌లో జన్మించిన భూమి పుత్రులైన ముల్కీలు
2. 15 ఏళ్ల స్థిర నివాసం ఉన్న ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారి పిల్లలు
3. 12 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న నాన్ ముల్కీల పిల్లలు

1. 1, 2 2. 1, 3
3. 2, 3 4. 1, 2, 3

**361. 1919 ముల్కీ ఫర్మానా ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో ఎన్ని సంవత్సరాలు నివసించినవారు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు?**
1. 10 2. 12
3. 15 4. 8

**362. 1919 ముల్కీ ఫర్మానా ప్రకారం స్త్రీలకు సంబంధించి ముల్కీ నిబంధనల్లో సరికాని (తప్పు) వ్యాఖ్య/వ్యాఖ్యలను గుర్తించండి.**
1. సదరు మహిళ ముల్కీగా పరిగణించబడే వ్యక్తి భార్య అయి ఉండాలి
2. ముల్కీగా పరిగణించబడే స్త్రీ ముల్కీ కాని పురుషుడిని వివాహం చేసుకుని హైదరాబాద్ రాజ్యంలో నివాసాన్ని వదులుకోని పక్షంలో ఆమెకు సహజంగా ఉన్న ముల్కీ పరమైన హక్కులు రద్దవుతాయి
3. ఒక వ్యక్తి హైదరాబాద్ రాజ్యంలో శాశ్వత నివాస కాలం 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని తిరిగి తన పూర్వ ప్రాంతానికి వెళ్లనని హామీ ఇస్తూ మేజిస్ట్రేట్ ద్వారా అఫిడవిట్ సమర్పిస్తే అతను/ ఆమెను ముల్కీగా పరిగణిస్తారు?

1. 1 2. 2
3. 1, 3 4. 3

**363. కింది సంస్థలు వాటి స్థాపక సంవత్సరాలను సరిగా జత చేయండి.**
1. హైదరాబాద్ అసోసియేషన్ ఎ. 1930
2. హైదరాబాద్ స్టేట్ రిఫార్మ్స్ బి. 1921
3. సొసైటీ ఆఫ్ యూనియన్ అండ్ ప్రోగ్రెస్ సి. 1926
4. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ డి. 1920

1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
2. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
4. 1–బి, 2–ఎ, 3–డి, 4–సి

**364. నిజాం ప్రభుత్వం 1887లో నిజాం కళాశాలను ఏర్పాటు చేసింది. ఈ కళాశాల్లో బోధనా మాధ్యమం?**
1. ఆంగ్లం 2. తెలుగు
3. ఉర్దూ 4. పారసీ

**365. సరైన జవాబును గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ): ముల్కీల అసంతృప్తిని చల్లార్చడానికి మీర్ ఉస్మాన్ అలీఖన్ ముల్కీ నిబంధనలకు సంబంధించి 1933లో ఒక ఫర్మానా జారీ చేశాడు
కారణం(ఆర్): 1930 దశాబ్దంలో పంజాబ్‌కు చెందిన ఖాన్ సాహెబ్‌లను హైదరాబాద్ సంస్థానంలో అనేక ఉన్నత ఉద్యోగాల్లో నియమించారు. దీంతో స్థానిక ఉద్యోగుల పదోన్నతి అవకాశాలు దెబ్బతిన్నాయి. దీంతో మళ్లీ ముల్కీ నాన్ ముల్కీ సమస్య ఉత్పన్నమయ్యింది
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనదే కాని (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనదే

**366. ముల్కీ ఉద్యమకారులు ముల్కీ లీగ్ (నిజాం సబ్జెక్ట్స్ లీగ్)ను నిజాం ఏ సంవత్సరంలో స్థాపించారు?**
1. 1930 2. 1935
3. 1932 4. 1936

**367. 'హైదరాబాద్ ఫర్ హైదరాబాదీస్' అనే నినాదం ఇచ్చిన సంస్థ?**
1. ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్
2. హైదరాబాద్ పీపుల్స్ కన్వెన్షన్
3. నిజాం ముల్కీ లీగ్
4. హైదరాబాద్ స్టేట్ రిఫార్మ్స్

**368. ఏ సంవత్సరంలో ముల్కీలీగ్‌లో చీలిక ఏర్పడి హైదరాబాద్ పీపుల్స్ కన్వెన్షన్ ఏర్పడింది?**
1. 1938 2. 1939
3. 1940 4. 1937

**369. కింది వాటిలో సరైన జవాబును గుర్తించండి.**
ప్రతిపాదన (ఎ): నిజాం ముల్కీ లీగ్ (నిజాం సబ్జెక్ట్స్ లీగ్) 1939లో రద్దు అయ్యింది
కారణం (ఆర్): కొందరు ముస్లిం మేధావులు ముస్లిం సార్వభౌమాధికారం అనే సిద్ధాంత ప్రభావంతో నిజాం ముల్కీలీగ్‌ను వదిలి' ఇత్తెహాదుల్ ముస్లిమీన్' సంస్థలో చేరారు
1. (ఎ) (ఆర్) రెండూ సరైనవే , (ఆర్)(ఎ)కు సరైన వివరణ
2. (ఎ) (ఆర్) రెండూ సరైనవే, (ఆర్)(ఎ)కు సరైన వివరణ కాదు
3. (ఎ) సరైనది, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) సరైనది

**370. రాజకీయ సంస్కరణలను సూచించడానికి నిజాం 1937లో ఏర్పాటు చేసిన కమిటీ ఏది?**
1. బహదూర్ అరవంముదుం అయ్యంగార్ కమిటీ
2. సయ్యద్ అబీద్ హసన్ కమిటీ
3. బూర్గుల రామకృష్ణారావు కమిటీ
4. ఏదీ కాదు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 346. 4 | 347. 1 | 348. 2 | 349. 3 |
| 350. 2 | 351. 1 | 352. 2 | 353. 3 |
| 354. 4 | 355. 2 | 356. 1 | 357. 4 |
| 358. 1 | 359. 4 | 360. 4 | 361. 3 |
| 362. 2 | 363. 2 | 364. 1 | 365. 1 |
| 366. 2 | 367. 3 | 368. 4 | 369. 1 |
| 370. 1 | | | |

సత్యప్రకాశ్
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్